


పొట్ట కూటి కోసం
గీత కార్మికుల బతుకు
బాట.. తోడు కోసం
ఎదురు చూస్తున్న
బుజ్జిపిట్ట.. మకరందం
కోసం సీతాకోక
చిలుక వేట..

సాయం సంధ్య వేళ ఎరుపెక్కిన ఆకాశం.. అస్తమించే వేళ భానుడి అరుణ వర్ణం.. చెరువు నిండా విరబూసిన శ్వేతకమలం.. ప్రకృతి మైమరపించిన క్షణం.. చెరువులో చిట్టి చేతుల చేపల వేట.. మత్స్యకారుల బతుకు పాట.. అరచేతిలో గిరిగిరా బొంగరం ఆట.. ఏదైనా క్షణ కాలం కనిపించే దృశ్యం.. కెమెరాలో బంధిస్తే శాశ్వతం.. ఆ జ్ఞాపకం.. చిరకాలం పదిలం.. నేడు వరల్డ్ ఫొటో గ్రఫీ డే సందర్భంగా
'చిత్ర మాలిక మధ్య పేజీల్లో'..

దృశ్యం శాశ్వతం

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నాగర్‌కర్నూల్

శనివారం 19, ఆగస్టు 2017 | పేజీలు 20



సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్దన్ రెడ్డి

కృష్ణా జలాల కేటాయింపులో..

అన్యాయం

- బీజేపీ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తాం
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి

7

మైనారిటీ సంక్షేమ అధికారిని

తొలగించాలి

- అక్రమాలపై విచారణ జరపాలి
- విద్యార్థి సంఘాల డిమాండ్
- ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన
- రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు

4

సాగునీటి కోసం నేటి నుంచి..

ఉద్యమం

- పీఆర్ఎల్ఐని రెండుగా విభజించాలి
- 19నుంచి 27వరకు ప్రచారోద్యమం
- 28న నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు
- టీజేఏసీ, పీఏవీ నాయకులు

20

నాన్న ఆశయ సాధన ఆమె గమ్యం.. అమ్మ చేయూత ఆమెకు అండ... పేద ప్రజలకు నిస్వార్థంగా సాయమందించాలన్నది ఆమె జీవిత లక్ష్యం.. తన ఆకాంక్షలు నెరవేర్చుకొనేంత వరకు అలుపెరుగకుండా కృషి చేశారు. అనుకున్నది సాధించారు. ఆమెనే కలెక్టరేట్ పరిపాలనాధికారి పుష్పలత. తండ్రి ఆశయ సాధనకు అనుగుణంగా ఉన్నత విద్యాభ్యాసం చేసిన ఆమె కల్వకుర్తి బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అంతటితో సంతృప్తి చెందకుండా గ్రూప్-2కు సిద్ధమయ్యారు. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. వనపర్తి డిప్యూటీ తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత వివిధ హోదాల్లో పని చేసి ప్రస్తుతం కలెక్టరేట్ పరిపాలనాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆమె జీవన ప్రస్థానమే ఈ వారం జర్నీ...

- నాగర్‌కర్నూల్, ఆంధ్రజ్యోతి

జర్నీ JOURNEY

అమ్మ చేయూత.. నాన్న ఆశయం..

- నలుగురు అన్నల గారాల చెల్లిని..
- నిస్వార్థంగా సాయం చేయడమే లక్ష్యం
- తొలి ప్రయత్నంలోనే గ్రూప్ - 2లో విజయం
- భర్త ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి..
- కలెక్టరేట్ పరిపాలనాధికారి పుష్పలత

2

జీవిత లక్ష్యం

సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడం నా జీవిత లక్ష్యం. వారి సంక్షేమం కోసం కృషి చేసినప్పుడే ప్రభుత్వ ఉద్యోగి జన్మకు సార్థకత చేకూరుతుంది. అందులో నేను కూడా పైసా వంతు ప్రయత్నం చేయాలనేదే ప్రధాన ధ్యేయం.



సామాజిక సేవకే

జీవితం అంకితం

ఉద్యోగ బాధ్యత నిర్వర్తిస్తూనే సామాజిక సేవకు అంకితం కావాలనేది నా ధ్యేయం. ప్రధానంగా రక్తదానాన్ని ఉద్యమం తరహాలో చేపట్టాలనేది నా సంకల్పం. నేను కోస్గీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించే సమయంలో 370 యూనిట్ల రక్తం సేకరించి రెడ్ క్రాస్‌కు అప్పగించడం ఆత్మ సంతృప్తినిచ్చింది. సమాజంలో మంచికి చావు లేదు. కావల్సిందల్లా మానవత్వాన్ని పెంపొందించే స్వభావం మాత్రమేనన్నది నా భావన. దేశ ప్రగతికి మూలాధారమైన విద్యార్థులు, యువత పెడద్రోవ పట్టకుండా చూడాలనేది నా మనో సంకల్పం. మనం ఒకరికి సాయం చేసినప్పుడు వారి కళ్లలో కనిపించే ఆనందం మన జీవితానికి ప్రాణవాయువు కావాలనేది నా అభిమతం.

అమ్మ చేయూత.. నాన్న ఆశయం

జర్నీ

- పాకెట్ మనీ రూ.100లో రూ.90 దానధర్మాలు
- నిస్వార్థంగా సాయం చేయడమే లక్ష్యం
- కలెక్టరేట్ పరిపాలనాధికారి పుష్పలత

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : ఆడపిల్ల పుట్టిందంటే ముఖం మాడ్చుకునే ప్రస్తుత వ్యవస్థకు వారి కుటుంబం పూర్తిగా భిన్నం. తాను కానిస్టేబుల్‌గా చాలీ చాలనిజీతంతో అష్టకష్టాలు పడుతున్నప్పటికీ కూతురు పుట్టాలని ఆ తండ్రి మొక్కని దేవుళ్ల, చేయని పూజలు లేవు. దైవం కూడా అంతా సులువుగా కనికరించలేదు. నలుగురి మగ సంతానం తర్వాత ఆడకూతురు పుట్టే భాగ్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాడు. పూర్వీకులు రాయలసీమకు చెందిన వారైనప్పటికి ఉద్యోగరీత్యా గద్వాల జిల్లా అయిజలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం నిర్వర్తిస్తున్న చెన్నయ్య తనకు ఇష్టమైన ఆడబిడ్డను అల్లారు ముద్దుగా పెంచారు. నలుగురు అన్నలు, తల్లిదండ్రుల గారాబాల పట్టిగా పెరిగిన ఆమె తండ్రి ఆశయసాధన కోసం నిరంతరం కృషి చేశారు. తల్లి చేయూతతో ఉన్నత స్థాయికి ఎదిగారు. ఆమెనే నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ పరిపాలనా అధికారి పుష్పలత. ఆమె జీవన ప్రస్థానమే ఈ వారం ఆంధ్రజ్యోతి జర్నీ.

నలుగురు అన్నల తర్వాత..

నలుగురు అన్నల తర్వాత ఆడపిల్లగా జన్మించిన నన్ను కుటుంబ సభ్యులందరూ ఆప్యాయంగా చూసుకునేవారు. ఒక రకంగా చెప్పాలంటే గాజుబొమ్మలా నన్ను పెంచారు. ప్రభుత్వ పాఠశాలలోనే ఓనమాలు దిద్దాను. శిథిలమైన మట్టి గోడలు, కనీస సదుపాయాలు లేని అయిజలోని ప్రభుత్వ పాఠశాలలో నా చదువుల ప్రస్థానం మొదలైంది. అదే ఊరిలో మా నాన్న కానిస్టేబుల్‌గా పని చేసేవారు. ఏడవ తరగతి వరకు అక్కడే చదువుకున్నాను. తర్వాత మా కుటుం బం పెబ్బేరులో స్థిరనివాసం ఏర్పరుచుకుంది. ప్రాథమిక విద్యాభ్యాసం నుంచే నాలో నాయకత్వ లక్షణాలు అధికంగా ఉండేవి. మిగతా విద్యార్థుల కంటే ముందుగానే పాఠశాలకు చేరుకొని తరగతి గదులను శుభ్రం చేయడంతోపాటు ప్రార్థనకు అవసరమైన ఏర్పాట్లు చేయడం దినచర్యగా ఉండేది. పదవ తరగతి వరకు పెబ్బేరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న నాకు మా నాన్న మాటలెప్పుడు చెవుల్లో ప్రతిధ్వనించేవి.

నాన్న మృతితో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం

మా ఇంటికి బంధువులు, స్నేహితులు ఎవరు వచ్చినా మా నాన్న నా కూతురు పుష్పలత ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తుందని పదేపదే చెప్పేవారు. టెన్త్ పూర్తయ్యాక కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో చేరాను. ఆ సమయంలోనే మా నాన్న మృతి చెందారు. దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైంది. మా అమ్మపై మోయలేని భారం పడింది. అయినా బాధ్యతల నిర్వహణలో మా అమ్మ వెనుకడుగు వేయలేదు. లక్ష రూపాయల కట్నంఇచ్చి పెళ్లి చేయడం కన్నా, నన్ను ఉద్యోగవంతురాల్ని చేయాలనే బలమైన అకాంక్ష ఉండేది. నాన్న ఆశయం, తల్లి చేయూతతో ఏదైనా సాధించాలనే తపన, తాపత్రయం నాలో క్రమంగా పెరిగింది. కోచింగ్ తీసుకునే ఆర్థిక స్థోమత కూడా లేకపోవడంతో ప్రతి అంశాన్ని సమగ్రంగా అధ్యయనం చేయడం అలవాటయ్యింది. డిగ్రీ తర్వాత బీఎస్సీ, బీఈడీ, ఎంఏ కూడా పూర్తి చేశాను. అదే సమయంలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుల నోటిఫికేషన్ వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో నాలుగు పోస్టులు మాత్రమే ఉన్నాయి. పోటీ పరీక్షలో నెగ్గి 1999 స్కూల్ అసిస్టెంట్‌గా నియామకమయ్యాను.

పేదల కళ్లలో ఆనందం చూడాలి

సామాన్యమైన కుటుంబంలో జన్మించిన నాకు పేదల కష్టాలు బాగా తెలుసు. నేను ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు మా నాన్న మృతి చెందారు. హాస్టల్‌లో ఉంటూ చదువుకొనేదాన్ని. ఆ సమయంలో పాకెట్‌మనీ కోసం మా అమ్మ వంద రూపాయలిస్తే దాంట్లో కేవలం ఐదు నుంచి పది రూపాయల మాత్రమే ఖర్చు చేసుకొని, మిగతా రూ.90 దానధర్మాల కోసం వినియోగించేదాన్ని. ఆదివారం నా కోసం అమ్మ మాంసాహార భోజనం వండుకొని కాలేజీకి తీసుకొస్తే, నేను హాస్టల్‌లో భోజనం చేసి అమ్మతెచ్చిన వంటకాలను పేదలకు పెడ్తుంటిని. యాచకులు ఎక్కడ కనిపించినా ఏదో కొంత సాయం చేయకుండా ఉండలేని బలహీనత నాది. కుడి చేతితో చేసే సహాయం ఎడమ చేతికి కూడా తెలియకూడదు.

నాలుగు గోడల మధ్య బందీ కారాదనే..

కల్వకుర్తి బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంటుగా ఉద్యోగం చేస్తున్నప్పటికీ నాలుగు గోడల మధ్య జీవితం పరిమితం కాకూడదనే బలమైన ఆకాంక్ష నన్ను వెంటాడేది. సమాజంలో పేదలకు నేరుగా సహాయం చేయగలిగే ఉద్యోగం కోసం నా అన్వేషణ మొదలైంది. 2005లో గ్రూప్-2కు పరీక్షకు హాజరయ్యాను. తొలి ప్రయత్నంలోనే ఆ అదృష్టం దక్కింది. వనపర్తి డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించాను. అనతి కాలంలోనే జిల్లా ఉన్నతాధికారులు నాకు వనపర్తి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పజెప్పారు. ఆ తర్వాత వివిధ హోదాల్లో పని చేశాను. నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఇ.శ్రీధర్ నాపై నమ్మకంతో కలెక్టరేట్‌లో ఏఓగా బాధ్యతలు అప్పజెప్పడం అదృష్టంగా భావిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో కలెక్టరేట్‌లో ఏఓగా నియామకమైన తొలి మహిళను నేనే కావడం ఎంతో ఆనందంగా ఉంది.

భర్త ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి

ఉన్నత విద్యావంతుడైన నా భర్త ప్రోత్సాహం వల్లనే కీలకమైన రెవెన్యూ శాఖలో రాణించగలుగుతున్నానని చెప్పడంలో నాకు ఎలాంటి భేషజం లేదు. కుటుంబ, ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో మా అత్తమామలు నాకు అమూల్యమైన సలహాలు, సూచనలిచ్చి వెన్ను తట్టి ప్రోత్సాహిస్తున్నారు. నెలకు రెండు లక్షల రూపాయల సంపాదించే అపారమైన మేధా సంపత్తి ఉన్నప్పటికి ఉమ్మడి కుటుంబంలో ప్రేమ అప్యాయతలకు దూరం కాకూడదనే నా భర్త ఆశయం నాకు జీవితానికి సరిపడ ఆనందాన్నిచ్చింది.

సంతోషం కలిగించిన సందర్భం

గ్రూప్-2కు మొదటి ప్రయత్నంలోనే ఎంపిక కావడం. నా తండ్రి ఆశయం, తల్లి లక్ష్యానికి అనుగుణంగా ముందడుగు వేయడం

బాధ కలిగించిన అంశం

నా ఇద్దరు సోదరులు, తండ్రి మృతి చెందిన సంఘటనలు నా జీవితాంతం బాధిస్తూనే ఉంటాయి.



ఇష్టమైన సినిమా అరుంధతి

ఇష్టమైన పుస్తకం బైబిల్, వచన సాహిత్యం

మెచ్చిన నటీనటులు అరుంధతి సినిమాలో అనుష్క పాత్ర

ఇష్టమైన కవులు జాషువా, దాశరథి

ఇష్టదైవం యేసుక్రీస్తు

కుటుంబసభ్యులతో కలెక్టరేట్ పరిపాలనాధికారి పుష్పలత

చల్లంగ చూడమ్మా తల్లీ

ఆధ్యాత్మికం

- ఉమ్మాపూర్‌లో భక్తిశ్రద్ధలతో బోనాలు
- సుఖ సంతోషాలు కోరుతూ పూజలు
- ఆకట్టుకున్న కోలాటాలు

వంగూరు: డప్పు వాయిద్యాలు, యువత చిందుల మధ్య ఆనందోత్సాహాలతో హరిజనులు పోచమ్మ, మైసమ్మ బోనాలు పండుగను శుక్రవారం మండలంలోని ఉమ్మాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. గ్రామం నుంచి మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొన్నారు. అమ్మవారికి పూజలుచేసి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సుఖసంతోషాలు వెల్లివిరియాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయం వద్ద మహిళలు బతుకమ్మ పాటలు, యువత కోలాటాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు అమ్మవారి ఆలయం చుట్టూ కోడి పుంజులు, బోనాలతో ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్‌రావు, ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామపెద్దలు బుచ్చయ్య, నిరంజన్, బుచ్చయ్య, శంకరయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.



బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నిఘా నేత్రంతో శాంతిభద్రతల పర్యవేక్షణ

- కల్వకుర్తి సీఐ మల్లికార్జున్‌రెడ్డి



కల్వకుర్తిఅర్బన్: నిఘా నేత్రంతో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నట్లు కల్వకుర్తి సీఐ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. శుక్రవారం ఆయన ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

నిఘా నేత్రాల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉంది?

కల్వకుర్తి పట్టణంలో నిఘా నేత్రాల ద్వారా ఎప్పటికప్పుడు శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నాం. నేరాలను నియంత్రిస్తున్నాం. పోలీస్ వాహనానికి సైతం సీసీ కెమెరా ఏర్పాటు చేయడం వల్ల సంఘటన స్థలంలో జరిగిన విషయాలను నేరుగా పరిశీలించే అవకాశం ఉంది.

ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ఎలా పని చేస్తోంది?

ఫ్రెండ్లీ పోలీసింగ్ వల్ల గ్రామాల్లోని ప్రజలతో సత్ససంబంధాలు కొనసాగుతున్నాయి.ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించడానికి గ్రామపోలీస్ వ్యవస్థ దోహదపడుతున్నది. ప్రభుత్వం సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తే.. గ్రామ పోలీసింగ్ వ్యవస్థను మరింత పటిష్టపరుస్తాం.

హరితహారాన్ని ఎలా కొనసాగిస్తున్నారు?

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. అంతరించిపోతున్న అడవులను పూర్తిస్థాయిలో యధా స్థితికి తీసుకురావాలంటే... మొక్కలను విరివిగా నాటి సంరక్షించాల్సిన అవసరం ఉంది. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో 5వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. దీంతో కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను నివారించొచ్చు.

బాల్యవివాహాలను నిరోధిస్తున్నారా ?

కల్వకుర్తి పరిధిలో బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నాం. ఇప్పటికే మండలో 15 బాల్య వివాహాలను అడ్డుకున్నాం. స్త్రీలకు18, పురుషులకు 21 సంవత్సరాలు నిండితేనే వివాహాలు జరిపింపాలి, లేకుంటే చర్యలు తప్పవు.

సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం సాధించడమే

టీ-మాస్ ఫోరం లక్ష్యం

ప్రైవేట్ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పులిజ్వాల పరుశరాములు

లీడర్ వాయిస్



కల్వకుర్తిఅర్బన్: రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యంగా టీ-మాస్ ఫోరాన్ని ఏర్పాటు చేశామని ప్రైవేటు రిజర్వేషన్ సాధన సమితి (పీఆర్‌ఎస్ఎస్) జిల్లా అధ్యక్షుడు పులిజ్వాల పరుశరాములు తెలిపారు. రాష్ట్రంలోని పేదలందరికీ అన్నిరకాల మౌళిక వసతులు కల్పించడంతో పాటు భూమిలేని వారికి భూ పంపిణీ జరిగినప్పుడే తగిన ఆర్థికాభివృద్ధి సాధించినట్లు అవుతుందని పేర్కొన్నారు. టీ-మాస్ ఆధ్వర్యంలో ఈ నెల 20న జిల్లా కేంద్రంలోని లహరిగార్డెన్‌లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు హామీలకే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 300 ప్రజా సంఘాలు ఏకమై టీ-మాస్‌ను స్థాపించినట్లు తెలిపారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌ను సాధించడమే లక్ష్యంగా పీఆర్‌ఎస్ఎస్ ఉద్యమిస్తుందని తెలిపారు. ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈనెల 21నుంచి అధికారులకు, ఉద్యోగులకు

శిక్షణా తరగతులు: కలెక్టర్

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : జిల్లాలో పనిచేసే అందరూ జిల్లా అధికారులు, ఉద్యోగులకు ఈనెల 21నుండి ఇ-లెర్నింగ్ పద్ధతిలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ సంస్థ నేతృత్వంలో జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 23 వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగ విధులు, నిబంధనలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో పద్ధతులు తదితర అంశాలపై ఈ శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఈనెల 21న మధ్యాహ్నం రెండు గంటల నుండి మొదటి బ్యాచ్‌లో అందరూ జిల్లా స్థాయి అధికారులు, రెండవస్థాయి అధికారులు, డీఆర్వోలు, డీఆర్డీవోలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు శిక్షణ ఉంటుందన్నారు. 22న 9గంటల నుంచి రెండవ బ్యాచ్‌లో జిల్లాలోని అందరూ తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల విద్యాధికారులు, మండల వ్యవసాయాధికారులతో పాటు తిమ్మాజిపేట, వెల్దండ, వంగూరు మండలాలకు చెందిన అందరూ గెజిటెడ్ హెడ్‌మాస్టర్లు, 23వ తేదిన ఉదయం 9గంటల నుండి 3వ బ్యాచ్‌లో అందరూ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్స్‌కు ఈ శిక్షణ తరగతులు ఉంటాయని, స్థానిక నల్లవెల్లి రోడ్‌లోని సాధన డిగ్రీ కళాశాలలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు, ఉద్యోగులందరూ నిర్ణయించిన తేదిన, నిర్దేశించిన సమయంలో శిక్షణ కేంద్రానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇ.శ్రీధర్

బతుకమ్మ చీరలు సక్రమ పంపిణీకి చర్యలు

సెప్టెంబర్ నెలలో పేద మహిళలకు పంపిణీ చేసే బతుకమ్మ చీరలు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో బతుకమ్మ చీరల పంపిణీపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌక ధరల దుకాణాల వారిగా వీఆర్వో, వీఆర్‌ఏ, పంచాయతీ కార్యదర్శి, డీలర్, మహిళా సంఘాల సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి ఫుడ్ సెక్యూరిటీ కార్డుల ఆధారంగా అర్హత కలిగిన మహిళలకే ఈ చీరలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన పేద మహిళలకు వీటిని అందించనున్నారు. ఈ సమావేశంలో జేసీ సురేందర్ కరణ్, డీఆర్వో మధుసూదన్‌నాయక్, డీఆర్డీవో సుధాకర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఏడీ మార్కెటింగ్ బాలమణి, డీసీఎస్వో మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ అనర్హులకు పంపిణీ చేయడం కాని, దుర్వినియోగం కాని జరిగితే సంబంధిత రెవెన్యూ అధికారులను బాధ్యులను చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముందుగానే అర్హుల జాబితా ఎఫ్‌పి షాపుల వారిగా సిద్ధం చేసుకొని ప్రతిపాదనలు పంపించాలని, వచ్చిన చీరలను సివిల్ సప్లైస్, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలని గోదాములలో ఎలుకలు లేని చోట భద్రపరచాలని ఆదేశించారు. జిల్లాలో 2.63 లక్షలకు పైగా లబ్దిదారులు ఉండవచ్చని తెలిపారు.

● చేప పిల్లల పెంపకం

జిల్లాలో 2017-18 సంవత్సరానికి పలు ఆధారాలతో రూ.2.25 కోట్ల చేప విత్తనాలు వేయనున్నట్లు కలెక్టర్ ఇ.శ్రీధర్ శుక్రవారం తెలిపారు. తన చాంబర్‌లో మత్స్య, నీటిపారుదల జిల్లా పంచాయతీ అధికారులతో చేప విత్తనాలు ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈ వృత్తిదారులు మాత్రమే వీటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఏడీ నాగులు, డీఐఓ గోవిందు, డీపీఓ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులకు స్థలాలు సేకరించండి

శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులకు గ్రామాల్లో స్థలం లేదంటే కుదరదని జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీకల్లా అన్ని గ్రామాల్లో శ్మశానవాటికలకు చెత్త వేయడానికి డంపింగ యార్డులు గుర్తించి నివేదికలు అందించాలన్నారు. పెండింగులో ఉన్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ సురేందర్ కరణ్, డీఆర్వో మధుసూదన్‌నాయక్, ఎస్‌డీసీ శ్రీరాములు, తహసీల్దార్లు, ఆర్డీవోలు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి

● మండల కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బిజినేపల్లి : అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బిజినేపల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి చేరిన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గాంధీనగర్‌లో సీసీ రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా నుంచి నాగర్‌కర్నూల్ వరకు డబుల్ రోడ్డును పర్యవేక్షించారు. 33లక్షలతో నిర్మించిన మండల మహిళా సమాఖ్య భవనం ప్రారంభించారు. 172 గొర్రెల యూనిట్ల పంపిణీ చేశారు. సారా మానేసిన కుటుంబాలకు పదకొండు మందికి పునరావాసం కింద పశువుల పంపిణీ చేశారు. ముగ్గురు బాధితులకు కిరాణం కొరకు ఆర్థిక సాయం చేశారు. మూడు ట్రైసైకిళ్లను దివ్యాంగులకు అందజేశారు. హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడారు. పేద అభివృద్ధి కోసమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, బంగారు తెలంగాణ దిశగా కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధి కారి అంజిలప్ప, టీఆర్ఎస్ నేతలు జక్కా రఘునందన్ రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఎంపీపీ రాములు, జడ్పీటీసీ సుధా పరిమళ, కుర్మయ్య, సర్పంచ్ తిరుపతయ్య, సుమలతా శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, అల్లాజి, కలీముల్లా, బాలస్వామి, శివయ్యయాదవ్, కాశన్న, మహేశ్వరావు, శ్రీనివాసులు, శేఖర్‌రావు, వెంకటేష్, మహెమూద్ ఖాన్, ఇండ్ల శ్రీనివాసులు, ఎంపీటీసీ సరస్వతి గోవర్ధన్‌రెడ్డి, మనోహర్, తహసీల్దార్ రవీంద్ర, ఎంపీడీఓ హరినాథ్, వైద్యులు వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

సహాయ నిధి చెక్కు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

వనపర్తి వ్యవసాయం: సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను గురువారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన సరిత, రేణుకలు శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. సరితకు 78వేలు, రేణుకకు 22 వేలు మంజూరు కాగా వారికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, కుమార్‌యాదవ్, నారాయణదాస్ కిట్టులు ఉన్నారు.

నిండా నీళ్లు.. మనకు కన్నీళ్లు

- ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు ఫుల్
- జూరాలలో నీళ్లు నిల్
- నీటి విడుదలపైనే ఆశలు

(ఆంధ్రజ్యోతి,గద్వాల): మహారాష్ట్ర పశ్చిమకనుమల్లో జన్మించిన కృష్ణానది ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలో కలుస్తుంది. బ్రహ్మపుత్ర, కృష్ణ ఉపనదులతో పాటు సరస్వతీ, మలప్రభ, గటుప్రభ ఉపనదులతో కృష్ణానది పారుతుంది. మహారాష్ట్రలో వర్షాలు కురవడంతో ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు నిండాయి. జూరాలకు మాత్రం చుక్కనీరు రాని వైనం నెలకొంది. కర్ణాటకలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా రెండు ప్రాజెక్టుల్లో నీళ్లు నిండడం వల్ల కర్ణాటక రైతాంగానికి ఊరట కలిగింది. కానీ ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి చుక్కనీరు రాకపోవడంతో జూరాలతో పాటు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీరు అందని పరిస్థితి నెలకొంది. ఆల్మట్టి ప్రాజెక్టు ప్రాంతంలో వర్షాలు లేకపోయినా ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నీరు చేరింది. అదనంగా వస్తున్న నీటితో నారాయణపూర్ ప్రాజెక్టు కూడా నిండింది. నారాయణపూర్ ప్రాజెక్టు 37 టీఎంసీలకు గాను ప్రస్తుతం 28 టీఎంసీల నీరు నిల్వ ఉంది. తెలంగాణ ప్రభుత్వం 15టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్నాటక ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినా వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పై నుంచి ఆశించిన స్థాయిలో వరదనీరు రాకపోవడం వల్లనే నీటిని ఇవ్వలేకపోతున్నామని కర్ణాటక ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు మంచినీటికి ఇబ్బంది పడడంతో పాటు జూరాల కింద సాగవుతున్నటువంటి పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. వర్షాలు కురవడం కాని, నారాయణపూర్ నుంచి నీరు విడుదల అయితే తప్ప జూరాలకు భవిష్యత్తు లేదు. ఆల్మట్టిలో పూర్తి స్థాయిలో నీరున్నా విడుదల చేయడం లేదు. దీంతో జూరాల కింద ఉన్న రైతాంగం సాగునీటి కోసం కన్నీటితో ఎదురు చూడాల్సిన పరిస్థితులు చోటు చేసుకున్నాయి.



మూసి ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు గేట్లు

కేఎల్ఐ ప్రధాన కాల్వ
నిర్మాణానికి మార్గం సుగమం

- ఏళ్ల కాలంగా ఉన్న జటిల సమస్యకు దక్కిన పరిష్కారం
- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి అర్బన్: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాల్వ నిర్మాణానికి మార్గం సుగమమైంది. కల్వకుర్తి సమీపంలోని రైతులు డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, శేకర్‌రెడ్డి, పాండుయాదవ్, తిరుపతయ్యయాదవ్ సోదరుల పొలం వద్ద కాల్వ నిర్మాణ పనులు భూసమస్య వల్ల నిలిచిపోయాయి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం ఆ రైతులతో కాల్వ నిర్మాణ ప్రాధాన్యతను వివరించి, ప్రభుత్వం తగిన విధంగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. నిర్ణీత కాలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతున్నామని, రైతులు సైతం సహకరించాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి కోరారు. అందుకు ఆ రైతులు సమ్మతించడంతో ఏళ్ల కాలంగా జటిలంగా ఉన్న భూ సమస్య పరిష్కారమైంది. దీంతో ప్రధాన కాల్వ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్సీ తెలిపారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సెప్టెంబర్ చివరి నాటికి కల్వకుర్తికి సాగునీరు అందించడమే లక్ష్యంగా యుద్ధ ప్రతిపాదికన పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆవంచ వద్ద దుందుభీ నదీపై వంతెన నిర్మాణం పూర్తి కావడంతో మిగతా ప్రధాన కాల్వ నిర్మాణ పనుల్లో ఉన్న సమస్య పరిష్కారమైందన్నారు. కేఎల్ఐ పనులను రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, జూపల్లి కృష్ణారావు, డాక్టర్ లక్ష్మారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డితో పాటు తాను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమానికి కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఎవరు అడ్డుపడ్డ కేఎల్ఐని పూర్తి చేసి తీరుతామని ఎమ్మెల్సీ నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా నదికి వరద జలాలు రాగానే సెప్టెంబర్‌లో కల్వకుర్తికి సాగునీరు వస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతులు అసత్యపు ప్రచారాలను నమ్మరాదని కోరారు. ఎమ్మెల్సీ వెంట టీఆర్ఎస్‌ఫ్లోర్ లీడర్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, వైస్‌ఎంపీపీ పర్వతాలుగౌడ్, నాయకులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోళి సురేందర్‌రెడ్డి, చింతల రమణారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు బన్నె శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

నెట్ బాల్, త్రోబాల్ పోటీలకు ఎంపిక

నాగర్‌కర్నూల్ అర్బన్: ఉమ్మడి జిల్లాలో నిర్వహించబోయే ఆటల పోటీలకు ఎంపిక నిర్వహిస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యనిర్వహణ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న బాల, బాలికలకు అండర్ 14, అండర్ 17 విభాగాలలో ఎంపిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెట్‌బాల్, త్రోబాల్ క్రీడాకారులు తమ ధ్రువీకరణ పత్రాలతో, బోనఫైడ్ తప్పనిసరిగా తీసుకొని మహబూబ్‌నగర్‌లోని జిల్లా పరిషత్ మైదానానికి చేరుకోవాలని తెలిపారు. అదనపు సమాచారం కోసం 9440546974 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

యావజ్జీవ కారాగార శిక్ష ఖరారు

తాడూరు : మద్యంలో క్రిమిసంహారక మందు కలిపి తాగించిన కేసులో వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష నాలుగవ అదనపు న్యాయమూర్తి రాధాదేవి విధించినట్లు నాగర్‌కర్నూల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. వివరాల ప్రకారం తాడూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన శంకరయ్య భార్య బంగారమ్మ అదే గ్రామానికి చెందిన అర్జునయ్య ఇద్దరు కలిసి 2013లో శంకరయ్యకు మద్యంలో క్రిమిసంహారక మందు కలిపి తాగించడంతో ఆయన మృతి చెందాడు. ఈ కేసులో వాదోపవాదాల తదుపరి అర్జునయ్యకు కారాగార శిక్షతో పాటు 2వేల జరిమానా న్యాయమూర్తి విధించినట్లు సీఐ తెలిపారు.

జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని తొలగించాలి

- కొల్లాపూర్‌లో ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

కొల్లాపూర్: జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిని వెంటనే విధుల నుంచి తొలగించాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం వేరు వేరుగా సప్తగిరి అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్‌లో రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. గురువారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో బారులో బాస్ అనే కథనంపై స్పందిస్తు ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యాక్షుడు కిరణ్ కుమార్, ఏబీవీపీ భాగ్ కన్వీనర్ మెంట శివకృష్ణ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శేఖర్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థుల గురుకుల పాఠశాలలకు ముఖ్య అధికారిగా ఉన్న సప్తగిరి గుడ్లు, చికెన్ సరఫరా చేసే కాంట్రాక్టుల వద్ద కాసులకు కకుర్తిపడి విందులు చేసుకొని విద్యార్థుల కడుపుకొట్టే విధంగా నాసీరకం ఆహార పదార్థాలను ప్రోత్సహించే విధంగా వ్యవరించినందుకు అతనిపై వెంటనే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బారులో బాస్ అనే కథనాన్ని ప్రచురించి సప్తగిరి లీలలను వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతిని విద్యార్థి సంఘాల నాయకులు ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు నవీన్, బార్గవ్, రమేష్, కిషోర్, రజనీకాంత్, లింగస్వామి, శివాజీ, రాంగోపాల్, రవి, హరికృష్ణ పాల్గొన్నారు.



ఆర్ఐకి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఏడుగురు బెట్టింగ్ రాయుళ్ల అరెస్టు

- రూ. లక్ష రీకవరీ
- మరో 15 ఏజెంట్లు, 80 మందిని గుర్తించాం
- డీఎస్పీ బాలకోటి

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లాలో శుక్రవారం ఏడుగురు బెట్టింగ్ నిర్వాహకులను అరెస్టు చేసి వారి నుంచి ఆన్ లైన్ ద్వారా రూ.లక్ష రీకవరీ చేశామని డీఎస్పీ బాలకోటి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పట్టణంలోని వేణు అపార్ట్‌మెంట్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న సమాచారంతో మొదట నలుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి సమాచారంతో మరో నలుగురు ఏజెంట్లను గతంలో అరెస్టు చేశామన్నారు. తాజాగా శుక్రవారం గద్వాల పట్టణంలో ఏడుగురు ఏజెంట్లయిన చింతరేవులజగ్గు అలియాస్ జగదీశ్, సూరి అలియాస్ సురేష్, కూరగాయల నర్సింహా, పూడూరు శేఖర్, తెలుగు పెద్దనర్సింహా, అయిజ కృష్ణ, నాగరాజులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రధాన నిందితులైన అయిజకు చెందిన రాఘవచారి తరువాత గద్వాలలో ముఖ్య ఏజెంటు జగదీష్, పూడూరు శేఖర్ అన్నారు. వీరి ద్వారా మరో 15 మంది ఏజెంట్లు, 80 మంది ఆడేవారిని గుర్తించామని వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. ఇక్కడి నుండే నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ఆడతారన్నారు. మొదట గెలిచిన వారికి రూ.4, 5లక్షల వరకు అయితే జగదీష్ ఇస్తాడని, అంతకు మించి రూ.10, 15లక్షలు అయితే అయిజ రాఘవాచారి ఇస్తాడని, అంతకు మించి డబ్బులు గెలిస్తే నెల్లూరుకు చెందిన అశోక్ వర్మ ఇస్తాడని, అంతకు మించి గెలిచిన వారికి శ్రీలంకకు చెందిన వారు పంపుతారన్నారు. గద్వాలలో ఈ క్రికెట్ బెట్టింగుల వల్ల ఎంతో యువత సర్వం కోల్పోయి ఆత్మహత్య పాలవడం జరిగిందన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గద్వాల జిల్లాలో బెట్టింగులు లేకుండా చూడడమే తమ బాధ్యత అని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్, తదితరులుఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

టీ మాస్ సదస్సును విజయవంతం చేయండి

చారకొండ: జిల్లా కేంద్రంలో ఈనెల 20న నిర్వహించనున్న టీమాస్ జిల్లా ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట పోస్టరును విడుదల చేశారు. దళిత, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం టీమాస్ పనిచేస్తుందని తెలిపారు.

సినిమా గైడ్



పార్థసారథి- నేను రాజు నేనే మంత్రి
అశోక - లై
నేషనల్ -జయ జానకి నాయక

నాణ్యతలో రాజీ పడొద్దు

● ఈఈ రమణమూర్తి



పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఈఈ

కల్వకుర్తిఅర్బన్: పట్టణంలోని 99 సర్వే నెంబర్‌లో చేపట్టిన నగర పంచాయతీ భవన నిర్మాణ పనులను శుక్రవారం ఈఈ రమణమూర్తి పరిశీలించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడొద్దని కాంట్రాక్టర్‌కు సూచించారు. సిమెంట్, ఇసుక, స్టీల్ విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. ఆయన వెంట డీఈ రియాజుద్దీన్ ఉన్నారు.

గణేష్‌గుప్తకు ఘన సన్మానం



గణేష్‌గుప్తను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

కల్వకుర్తిఅర్బన్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తను జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం కల్వకుర్తి మండలానికి చెందిన ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సన్మాన కార్యక్రమానికి కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం నేత దాచేపల్లి శ్రీనివాసులు (శివాలయం) ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు తరలివెళ్లారు. కార్యక్రమానికి గణేష్‌గుప్త ముఖ్యఅతిథిగా హాజరు కాగా... ఆయనను నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహకరించాలని ఆర్యవైశ్య సంఘం నేత దాచేపల్లి శ్రీనివాసులు కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రమేష్, వాసశేఖర్, దాచేపల్లి శ్రీనివాసులు (డీఆర్‌కే), సంబు ముత్యాలు, శ్రీను పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాన్ని సాధించాలి

● ఏపీడీ గోవిందరాజులు



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ గోవిందరాజులు

వెల్దండ: హరితహారం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ఏపీడీ గోవిందరాజులు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గోవిందరాజులు మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించడంతో పాటు వేతనాలను సకాలంలో చెల్లించాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 40 వేల మొక్కలు నాటాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఆరుగురు ఫీల్డ్ అసిస్టెంట్లకు మెమోలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ లక్ష్మయ్య, ఈసీ, ఫీల్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిసెంట్లు పాల్గొన్నారు.

పాపన్న సేవలు చిరస్మరణీయం

● నాయకుల ఘన నివాళి



సర్వాయిపాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

వెల్దండ : బడుగుల సంక్షేమం కోసం.. మొఘల్ చక్రవర్తులతో అలుపెరగని పోరాటం చేసిన పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 367 జయంతి వేడుకలను మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు మట్ట వెంకటయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి విష్ణుగౌడ్, బీజేపీ జిల్లా నాయకుడు రాఘవేందర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, కృష్ణ, బుచ్చయ్య, శ్రీనివాస్‌యాదవ్ హమీద్, తిరుపతిరెడ్డి జంగయ్య, బిక్షపతి, యాదగిరి పాల్గొన్నారు.

చారకొండలో..: గౌడ సంక్షేమ సాంస్కృతిక సంఘం గౌరవాధ్యక్షుడు కలగోని నారయ్యగౌడ్, అధ్యక్షుడు సవారి జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గురువయ్యగౌడ్, బాల్‌రాంగౌడ్, గజ్జె యాదయ్యగౌడ్, అనంద్‌గౌడ్, అంజిగౌడ్, నవిన్‌గౌడ్, శంకర్‌గౌడ్, సత్యంగౌడ్ పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమి పూజ

ఊర్కొండ: మండలంలోని రేవల్లి పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఎంపీపీ దీపాగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు హైమావతిలు శుక్రవారం భూమిపూజ చేశారు. మండలంలో 8 గ్రామ పంచాయతీల నూతన భవనాలకు నిధులు మంజూరై నట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు రమేష్, సుదర్శన్, రమేష్ పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ

మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయాలి

● ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

కల్వకుర్తిఅర్బన్: విద్యావ్యవస్థను భ్రష్టుపటిస్తున్న జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సప్తగిరిని విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు లక్పతీనాయక్, గణేష్, కృష్ణ, రాజులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీటీ హరిందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వం నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుంటే.. గురుకులాల పర్యవేక్షణ అధికారి సప్తగిరి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారన్నారు. మైనార్టీ గురుకులాలకు గుడ్లు, చికెన్ సరఫరా చేసే కాంట్రాక్టర్లతో కలిసి మందు పార్టీలో పాల్గొని విద్యావ్యవస్థకే మచ్చ తెచ్చారని పేర్కొన్నారు. కలెక్టర్ తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



డీటీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఘనంగా పద్మశాలీల వన మహోత్సవం

చారకొండ: మండల కేంద్రానికి చెందిన పద్మశాలీలు శుక్రవారం వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చారకొండ తహసీల్దార్ నర్సయ్య దంపతులు, జీహెచ్ఎం రుద్రసాంబయ్య హాజరయ్యారు. అయోధ్యనగర్ మైసమ్మ ఆలయం ఆవరణలోని చెట్లకింద చారకొండ పద్మశాలీ అభివృద్ధి సేవ సంఘం గౌరవాధ్యక్షుడు ఇంజమూరి సత్యనారాయణ, అధ్యక్షుడు సీహెచ్ సత్యం, ఉపాధ్యక్షుడు మన్న తిరుపతయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడు సిరందాసు శ్రీనివాసులు, కులపెద్దల ఆధ్వర్యంలో వనదేవతలకు నైవేద్యాలు సమర్పించారు. కుటుంబసమేతంగా సహపంక్తి భోజనాలు చేసి ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. తహసీల్దార్ దంపతులకు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కులపెద్దలు సుదర్శన్, డా.శ్రీను, కుకుడాల శ్రీను, ఏలే శ్రీను, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



సహపంక్తి భోజనాలు చేస్తున్న పద్మశాలీలు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో.. మండలానికి చెందిన ఆర్యవైశ్యులు రంగారెడ్డి జిల్లా అయ్యసాగర్ సమీపంలోని శివాలయ దేవస్థానం ఆవరణలో వనమహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు పానుగంటి అంజయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వనదేవతలకు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో నర్సింహ, వీరభోమ్మ శ్రీనివాసులు, రమేష్, చిన్ని శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ

కల్వకుర్తి రూరల్: మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన బాలచందర్‌కు చికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 10 వేలను మంజూరు చేయించారు. శుక్రవారం బాధితుడి తండ్రి రాములుకు చెక్కును అందజేశారు. కసిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రామేశ్వరమ్మ, జడ్పీటీసీ సభ్యుడు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ ఆనంద్‌కుమార్, రమణారెడ్డి పాల్గొన్నారు.

నలుగురికి రిమాండ్

ఊర్కొండ: మండలంలోని గుడిగాన్‌పల్లి గ్రామానికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ బాల కృష్ణ తెలిపారు. కుటుంబ తగదాల వల్ల కొన్ని రోజుల క్రితం గోవింద్, అతని భార్య ఎల్లమ్మలపై దాడి చేసిన వెంకటయ్య, తిరుపతయ్య, రాములు, గోపాలుపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి గురువారం సాయంత్రం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వంగూరు: మండలంలోని డిండి చింతపల్లి దుందుభీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం తెల్లవారుజామున పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేశామన్నారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే ఊరుకోమని హెచ్చరించారు.

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్

వంగూరు:ఉపాధ్యాయుల సమస్యలపై డీటీఎఫ్ యూనియన్ ప్రభుత్వంపై నిరంతరం పోరాటం చేస్తుందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉల్పర, వంగూరు, ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలో సాధన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. నూతన విధానం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రామస్వామి, నాగార్జున్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా ఈదమ్మ ఉత్సవాలు

బల్మూర్: మండల పరిధిలోని తుమ్మన్‌పేట గ్రామ సమీపంలో ఉన్న ఈదమ్మ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రావనమాసం చివరి వారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో మొక్కులను తిర్చుకున్నారు. ద్వీచక్ర, ఆటో, కార్లతో పాటు ఎడ్ల బండ్లపై భక్తులు కుటుంభ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో జరిగే బ్రహ్మోత్సవాలకు బల్మూరు, అచ్చంపేట, తెల్కపలి, ఉప్పునుంతల, లింగాల, మండలాలే కాకుండ ఇతర మండలాల నుండి చాలా మంది భక్తులు పాల్గొని తమ మొక్కులను చెల్లించుకుంటారు. అమ్మవారికి ఆయా మండలాల నుంచి వచ్చిన భక్తులు వడిబియ్యం పోసి, కుంకుమార్చనలతో పూజిస్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచX ల సంఘం తాలుక అధ్యక్షులు ఎద్దుల నర్సింహ గౌడ్, గ్రామ సర్పంచ్ బాలస్వామి గౌడ్, భక్తులు పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ ఇస్తున్న అధికారులు

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

అచ్చంపేట: చట్టం ముందు అందరూ సమానమే అని బాలికలకు మైనార్టీ తీరకముందే బాల్య వివాహాలు చేపడితే బాలికలతో పాటు వారి తల్లిదండ్రులపైన చట్టపరమైన చర్యలు తప్పవని సీడబ్ల్యూసీ జిలా అధికారి దశరథం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఠంగాపూర్ కాలనీకి చెందిన నారయ్య, ఊషమ్మ దంపతుల కూతురు ఉమాదేవికి మైనార్టీ తీరక ముందే పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి, ఉత్తయ్య కుమారుడు మధుకు శుక్రవారం ఉదయం 11గంటలకు అచ్చంపేట పట్టణంలోని ఠంగాపూర్ కాలనీలో పెండ్లి చేయుటకు సిద్దమౌతుండగా.. విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి స్థానిక పోలీసుల సహకారంతో వివాహన్ని అడ్డుకొని వీరి సమాచారం మేరకు జిల్లా సీడబ్ల్యూసీ అధికారి దశరథం చేరుకొని 18 ఎండ్లు నిండని బాలికలకు వివాహం చేస్తే జరిగే నష్టాల గురించి బాలికతో పాటు, వారి తల్లి దండ్రులకు బంధువులకు కౌనిన్సెల్లింగ్ నిర్వహించి బాలికను జిల్లా హోం స్టేట్‌కు తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కమల, విజయలక్ష్మి మహిళా పోలీసు ఇందిరమ్మ ఉన్నారు.

హరితహారంపై సమీక్షా సమావేశం

• డ్వామా పీడీ సుధాకర్

ఉప్పునుంతల: ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని డ్వామా పీడీ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం అయిన ఎంపీడీఓ కార్యాలయంలో హరితహారం పథకంపై ఈజీఎస్ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హరితహారంలో టార్గెట్‌ను పూర్తి చేయడంతో పాటు, వాటిని సంరక్షించడంతో పాటు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వర్షాలు లేని సమయంలో ట్యాంకర్ల ద్వార నెలకు మూడు సార్లు మొక్కలకు నీళ్ళు పోయించాలని సూచించారు. జియో ట్యాకింగ్ ద్వార ప్రతి మొక్కకు పర్యవేక్షణ ఉంటుందని మొక్కలపై నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు, టీఏ సింగోటం, ఐకేపీ ఏపీఎం సైదులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతులను మోసగిస్తున్న ఇన్సూరెన్స్ కంపెనీలు

• సింగిల్‌విండో ఛైర్మన్ నరేందర్‌రెడ్డి

ఉప్పునుంతల: రైతులు బ్యాంకుల ద్వార వివిధ పంటలకు ఇన్సూరెన్X్స ప్రీమియం చెల్లిస్తున్నారు. అయితే వర్షాలు పడక కరువు ఏర్పడి పంటలు ఎండిపోతున్నా కూడా ఇన్సూరెన్X్స కంపెనీలు ప్రీమియం చెల్లించకుండా రైతులకు ఎగనామం పెడుతూ మోసగిస్తున్నాయని సింగిల్‌విండో ఛైర్మన్ మడ్డు నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రధాన మంత్రి పసల్ భీమాపై ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నప్పటికీ, ఆచరణకు విరుద్ధంగా ఉందని మండలంలో సీఏసీఎస్ ద్వారా 2016-17 సంవత్సరానికి మూడువేల 673 మంది రైతులు 19లక్షలు 17-18 సంవత్సరంలో మూడు వేల 712మంది రైతులు 20లక్షలు వివిధ పంటలకు ఇన్సూరెన్X్స చేయగా కరువు ఏర్పడలేదని ప్రీమియం చెల్లించకుండా మోసగిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉప్పునుంతల, వంగూరు మండలాల్లో కరువు ఏర్పడిందని వ్యవసాయ శాఖ గణాంకాలు చెబుతున్న ప్రీమియం చెల్లించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పంట నష్టం పరిహారం కింద ఎనిమిదివేల కోట్లు మంజూరు చేసింది. ఇంతకంటే బలమైన ఆధారం ఇన్సూరెన్X్స కంపెనీకి ఎం కావాలని ప్రశ్నించారు.

మా సమస్యలు పరిష్కరించండి

అచ్చంపేట అర్బన్: గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె శుక్రవారానికి రెండోరోజుకు చేరుకుంది. ఢిల్లీ, మద్రాసు కోర్టులు ఇచ్చిన తీర్పులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని ఏఐజీడీఎస్‌యూ వనపర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం పట్టణంలోని తపాలకార్యాలయం ముందు గ్రామీణ తపాల ఉద్యోగులు చేపడుతున్న నిరవదిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తపాల ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ మహదేవయ్య, వనపర్తి డివిజన్ సెక్రటరి కామ్రెడ్ శంకరయ్యలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 16 నుండి వచ్చేనెల 25వ తేదీవరకు గ్రామీణ తపాల సిబ్బంది సమస్యలపై నిరవదిక సమ్మె చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు వారి పరిస్థితులను గమనించి ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర కమిటీ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి అందజేసి తొమ్మిది నెలలు గడుస్తున్నా వారి డిమాండ్లు నేటికి అమలు చేయలేదన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు ఎనిమిది గంటలు పనిని కల్పించి వారికి సివిల్ సర్వెంట్ల హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. టార్గెట్‌ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం వేదింపులు ఆపివేయాలన్నారు. ఆత్మ విశ్వాసంతో ఏకైక లక్ష్యంతో పారాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పోరాటాన్ని విజయవంతం చేసుకోలేని పక్షంలో మరల 2026 వరకు మన జీవితాలు ఇలానే ఆర్థికంగా కొనసాగుతాయన్నారు. సిబ్బంది సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అస్టెంట్ సెక్రటరి రాము, వెంకటయ్య, బాలాజి, జాంహంగీర్, దేవేందర్, కురుమూర్తి, రమేష్, ఈశ్వరయ్య, పవన్, ముస్తఫ, బచ్చన్న, రాజేశ్వర్‌రెడ్డి, సుబాన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

• రెండోరోజుకు చేరిన సమ్మె



నిరవధిక సమ్మెలో మాట్లాడుతున్న ఏఐజీడీఎస్‌యూ వనపర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి

కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా

• నరేంద్రమోదీ పథకాలతో ముందుకొస్తున్న యువత

• బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ఆచారి

అచ్చంపేట: పల్లె పల్లెకు బీజేపీ అనే కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో శుక్రవారం బీజేపీ జెండా విష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి టి.ఆచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సింగారం గ్రామం కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉండేదని, నరేంద్రమోదీ పథకాలతో యువతలో ఒక భరోసా, నమ్మకం ఏర్పడి బీజేపీ వైపు పరుగులు పెడుతున్నారని ఆయన అన్నారు. మోదీ చేపడుతున్న సంక్షేమపథకాలు, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం తామే పథకాలను ప్రవేశపెడుతున్నట్లుగా చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. బేటి పడావో... బేటి బచావో అనే కార్యక్రమంతో పాటు యువతకు ఎన్నో ఆకర్షనీయమైన పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. కురుమ యాదవులకు కేంద్ర ప్రభుత్వం నాలుగు వేల కోట్ల రూపాయలను నాబార్డు ద్వారా మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వం మేమే ఇస్తున్నట్లుగా పథకాన్ని మార్చుకొని ప్రచారం చేసుకుంటుందన్నారు. రానున్న కాలంలో బీజేపీదే ప్రభుత్వమని ప్రతి ఒక్కరు బీజేపీ వైపు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. యువత బీజేపీని పల్లె పల్లెకు తీసుకెళ్లి పార్టీ పటిష్టతను పెంచాలని యువ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అభివృద్ధి కన్వీనర్ నరెందర్‌రావు, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి బాలాజీ, గిరిజన మోర్చ నాయకులు మంగ్యానాయక్, మైనార్టీ నాయకులు బాబా, జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి జానకి, గణేష్, ఎస్.కె.బాబుతో పాటు తదితరులు ఉన్నారు.

జియో ట్యాగింగ్‌తో ప్రతిమొక్కకు పర్యవేక్షణ

• డ్వామా పీడీ సుధాకర్

ఉప్పునుంతల: హరితహారం పథకంలో నాటిన ప్రతి మొక్కను జీయో ట్యాకింగ్ ద్వార పర్యవేక్షించి బతికిన మొక్కలకే నిర్వహణ ఖర్చులు చెల్లించడం జరుగుతుందని డ్వామా పీడీ సుధాకర్ అన్నారు. ఆయన శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మూడో విడత హరితహారం పథకంలో జిల్లాకు కోటి 25 లక్షల మొక్కలు టార్గెట్ ఉండగా, వర్షాభావ పరిస్థితుల వలన 50లక్షల మొక్కలు నేటి వరకు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో మళ్ళీ మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. శనివారం జిల్లా అధికారులు ఇరిగేషన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్, నాగర్‌కర్నూల్‌లోని కెనాల్ కాల్వల వెంట మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. జిల్లాలో రీసర్వే ద్వార మరుగు దొడ్లు లేని ఒక లక్ష నాలుగు వేల కుటుంబాలను గుర్తిండం జరిగిందన్నారు. అందులో 16 వేల 840మరుగుదొడ్లు నిర్మాణంలో ఉన్నాయని, మిగతా 87వేల కుటుంబాలను అక్టోబర్ రెండో తేదీ వరకు స్వచ్ఛభారత్ మిషన్‌లో నిర్మించుకునే విధంగా గ్రామ మహిళా సంఘాలు, యువజన సంఘాల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో మేనెల నుండి పని చేసిన కూలీలకు రూ.12కోట్ల 75 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని వారం రోజుల్లో చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో 2013లో ఏపీఓ సాయిశంకర్ అక్రమాలకు పాల్పడడంతో కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల వివరాలను జిల్లా కార్యాలయానికి పంపించాలని ఎంపీడీఓ లక్ష్మణ్‌రావుకు సూచించారు.

సినిమా గైడ్



శ్రీసత్యలక్ష్మి: ఫిదా
శ్రీసాయిరాం: జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీప్రసన్న గ్యాస్ ఏజెన్సీ
భారత్ గ్యాస్ అచ్చంపేట.
ఫోన్ : 9441783722
16వ తేదిన బుక్ చేసుకున్న వారికి 17న సిలిండర్లు పంపిణీ చేస్తారు.

మిషX భగీరథ పనులు సకాలంలో పూర్తి చేస్తాం

• ఈఈ రమణమూర్తి

అచ్చంపేట: అనుకున్న సమయానికి మిషX భగీరథ పనులు పూర్తి చేస్తామని ఈఈ రమణమూర్తి అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ ఛైర్మెX తులసిరాంతో కలిసి పట్టణంలో నిర్మించ తలపెట్టిన ఐదు వాటర్‌ట్యాంకుల స్థల పరిశీలనను ఆయన పరిశీలించారు. పట్టణంలోని రెండు పది లక్షల లీటర్ల ట్యాంకులు, మూడు ఐదు లక్షల లీటర్ల ట్యాంకులు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మధురానగర్, చౌటపల్లిరోడ్, వ్యవసాయ మార్కెట్, సాయినగర్, వలపట్లలో ఈ ట్యాంకులు నిర్మిస్తున్నట్లు వివరించారు. ఒక్కొక్క ట్యాంకు నిర్మాణం కోసం వెయ్యి గజాల స్థలం అవసరం పడుతుందన్నారు. త్వరలో పనులు పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మిషX భగీరథద్వారా నీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రియాజ్, తదితరులు ఉన్నారు.


భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

ఎస్‌ఓకు వినతి పత్రాన్ని అందజేసిన రైతులు

60 ఎకరాల భూమి కబ్జా

అచ్చంపేట: మండల పరిధిలోని చంద్రసాగర్ ప్రాజెక్ట్ సమీపంలోని 262, 266 సర్వే నెంబర్‌లో గల 60 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఆక్రమించుకున్నారని గ్రామానికి చెందిన దాదాపు 60మంది రైతులు శుక్రవారం ఆర్డీఓ కార్యలయంలో ఎస్‌ఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రాజేక్టు ప్రాంతంలో ఎస్టీ లంబాడ కులానికి చెందిన పేద రైతులు ప్రతి నిత్యం చంద్రసాగర్ సమీపంలోనికి చేపలు పట్టడానికి వేళ్తుంటారు. భూములను ఆక్రమించుకోవడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదని వారు పేర్కొన్నారు. ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తిచేశారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.




కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్X గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మెరుపుదాడి

- నాటు వైద్యుడి ఇంట్లో సోదాలు
- రూ.60 వేల మందుల స్వాధీనం
- కేసు నమోదు



పచ్చకామెర్ల వైద్యుడి ఇంట్లో సోదాలు చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

గోపాల్‌పేట: నాటు వైద్యుడి ఇంటిపై డ్రగ్‌ఇన్‌స్పెక్టర్లు దాడిచేశారు. నకిలీ మందులు విక్రయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అందిన సమాచారం మేరకు శుక్రవారం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలో టి.శివకుమార్ అనే పచ్చ కామెర్ల వైద్యుడి ఇంటిపై గద్వాల జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి రాఘవేందర్, వీఆర్వో లక్ష్మయ్యలతో కలిసి సోదాలు జరిపారు. రూ.60వేల నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఇటీవలే గద్వాల జిల్లాలో దాడులు నిర్వహించి 8మందిపై కేసులు చేసినట్లు చెప్పారు. గోపాల్‌పేట పచ్చ కామెర్ల వైద్యుడి ఇంట్లో 15రకాల మందులున్నాయని, 6రకాలు సేల్‌ప్యాక్, 9రకాల ఇతర మందులున్నాయని వాటిని స్వాధీన పరుచుకొని అతడిపై 1940-18/సీ డ్రగ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కోర్టులో హాజరుపరిచి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఐ బాలకృష్ణ చెప్పారు.

కృష్ణా జలాల్లో పాలమూర్, రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం

- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దన్X రెడ్డి



సమావేశానికి హాజరైన బీజేపీ శ్రేణులు

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి: కృష్ణా జలాల కేటాయింపుల్లో మహబూబ్‌నగర్,రంగారెడ్డి జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దీన్ని తాము ఖండిస్తున్నామని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నాగం జనార్దన్X రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ 6 జిల్లాల ముఖ్యనాయకులతో నిర్వహించిన కృష్ణాజలాల సాధన కార్యాచరణ సదస్సులో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌కు రాజకీయంగా పునర్జన్మనిచ్చిన మహబూబ్‌నగర్‌కు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు కేటాయించిన 2టీఎంసీల నీటిని ఈరెండు జిల్లాలకే వినియోగిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం, ఇప్పుడు ఇందులో అర టీఎంసీ నీటిని డిండికి తీసుకెళ్లేందుకు అనుమతులిచ్చారని ఆరోపించారు. పాలమూరు నుంచి డిండికి నీటిని తరలించవద్దని, దీన్ని నిరోధిస్తామని చెబుతూ సీఎంకు లేఖరాసిన జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఇప్పుడెందుకు నోరుమెదపడం లేదని నిలదీశారు. కాంట్రాక్టర్ల కమీషన్లకు కక్కుర్తిపడి పాలమూరు ప్రజలకు అన్యాయం చేస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ అన్యాయాన్ని సహించేదిలేదని, దీనిపై ప్రజల్లో అవగాహనపెంచి రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ నాయకత్వంలో ఉద్యమిస్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని భూములకు ఉద్దేశించిన కేపీలక్ష్మిదేవిగూడెం రిజర్వాయర్‌ని ఎందుకు ప్రారంభించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో బోఫోర్స్ కంటే 40రెట్ల కుంభకోణం జరిగిందని, దీన్ని శనివారం బట్టబయలు చేస్తానని ప్రకటించారు. బీజేపీ మహబూబ్‌నగర్ జల్లా అధ్యక్షురాలు జి.పద్మజారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్‌నేత నాగూరావు నామాజీ, రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, జిల్లాల అధ్యక్షులు నాగం శశిధర్ రెడ్డి, అయ్యగారిప్రభాకర్‌రెడ్డి, ప్రహ్లాదరావు, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు శ్రీవర్ధన్X రెడ్డి, రజనీరెడ్డి, కొండన్న, నరసింహులు,రాములు, రతంగ్‌పాండురెడ్డి, బాలరాజు,సుదర్శన్X రెడ్డి, రాజేందర్‌రెడ్డి ఆయా జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామ సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. ఎస్సై ప్రదీప్‌కుమార్ వివరాలమేరకు నారాయణపేట మండలం కోటకొండకు చెందిన చంద్రశేఖర్ (36)అనే వ్యక్తి నాగర్‌కర్నూల్‌లో ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం రాత్రి పది గంటల సమయంలో మోటార్‌సైకిల్‌పై మహబూబ్‌నగర్‌కు బయలుదేరాడు. మంగనూరు గ్రామ సమీపంలో మహబూబ్‌నగర్ నుంచి బిజినేపల్లి వైపు వస్తున్న క్రూజర్ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థిని చితకబాదిన పీఈటీ

- స్పృహ కోల్పోవడంతో ఆసుపత్రిలో చికిత్స

గద్వాలక్రైం : కుమారుడికి విద్యాబుద్ధులు నేర్పమని తాము కష్టపడి పనిచేస్తూ ప్రైవేట్ స్కూల్‌కు పంపిస్తే పీఈటీ విచక్షణారహితంగా దాడిచేసి ఆస్పత్రి పాలు చేశాడంటూ విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు రాజేశ్వరి, మహంతప్పల కథనం మేరకు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బుర్థపేటలోని ఇండోఇంగ్లీష్ పాఠశాలలో గట్టు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన భరత్X 9వ తరగతి చదువుచున్నాడు. శుక్రవారం తమ కుమరుడు కూర్చున్న బెంచీదగ్గర కొందరు విద్యార్థులు తోసులాడుకున్నారన్నారు. ఆ క్రమంలో వారు తోసుకుంటూ తమ కుమారిడి పుస్తకాలపై పడటంతో అవి చిరిగిపోయాయన్నారు. దీంతో తమ కుమారుడు వారిని కోపంతో తిట్టాడని తల్లిదండ్రులు తెలిపారు. దీంతో వారు వెళ్లి పీఈటీకి చెప్పడంతో అతడు కోపంతో వచ్చి తమ కుమారుడిని కర్రతో విచక్షణారహితంగా కొట్టడంతో స్పృహ కోల్పోయాడన్నారు. విషయం బయట పడితే తమ పాఠశాలకు ఇబ్బందులని గ్రహించి సిబ్బంది మూర్ఛ వచ్చిందని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి తమకు సమాచారం అందించి అక్కడి నుంచి జారుకున్నారని వారు తెలిపారు. పిల్లలపై ఇలా విచక్షణారహితంగా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయంపై పాఠశాల కరస్పాండెంట్ రవిప్రకాష్‌రెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా విద్యార్థిని మందలించామే కాని కొట్టలేదని తెలిపారు.

రైల్వే బోగి నిర్మాణ కర్మాగారం ప్రారంభం

కృష్ణ: తెలంగాణ రాష్ట్ర సరిహద్దు కర్ణాటక రాష్ట్రంలోని సైదాపూర్ కడెచూర్ గ్రామాల మధ్యన నిర్మించిన రైల్వే బోగి కోచ్X కర్మాగారాన్ని కేంద్ర రైల్వే శాఖమంత్రి సురేష్‌ప్రభు శుక్రవారం వీడియో కాన్ఫరెన్X్స ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. స్థానికంగా ఉన్న శిలాఫలకాన్ని రాయిచూర్ ఎంపీ బీవీ నాయక్, ఎమ్మెల్సీలు అమర్‌నాథ్ పాటిల్, అమరేందర్ పాటిల్‌లు ప్రారంభించారు. రైల్వే కోచ్X కర్మాగారం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ బీవీనాయక్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీ మల్లికార్జున్X ఖర్గే మంజూరు చేసిన ఈ కర్మాగారాన్ని 147ఎకరాల విస్తీర్ణంలో రూ.80కోట్లతో కర్ణాటక ప్రభుత్వం నిర్మించగా నేడు ఎన్డీయే ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. కర్ణాటక, హైదరాబాద్ ప్రాంతాల్లోని కార్మికులకు ఈ రైల్వే కోచ్X కర్మాగారంలో ఉపాధిని కల్పిస్తామన్నారు. ఇక్కడ 470 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ కర్మగారం ద్వారా భూములు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగమిచ్చి ఆదుకోవాలని ఎంపీ నాయక్ రైల్వే ఉన్నత అధికారులను కోరారు. కార్యక్రమంలో రైల్వే కోచ్X అధికారులు విజయ్ ప్రతాప్‌సింగ్, తాలుకా, జిల్లా పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటినుండొక సర్దార్ సర్వాయి పాపన్న రావాలి

- జయంతి వేడుకలో ఆంజనేయులు గౌడ్



సర్దార్‌పాపన్నగౌడ్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

గద్వాల రూరల్: రాజుల పాలనను ఎదిరించి ఒక్కొక్క కోటను జయించి గోలుకొండను కొట్టిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వారసులముగా ప్రతి ఇంటి నుంచి ఆయన స్ఫూర్తితో ఒకరు ముందుకొస్తే ఇక్కడి బంగ్లాలను బద్దలు కొట్టి ఆత్మగౌరవాన్ని కాపాడిన వారమవుదామని బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయులు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా జమ్మిచేడు గ్రామ సమీపంలోని సీఎన్‌జీ ఫంక్షన్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దీపాలు వెలిగించి పూలమాలు వేసి నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షతన వహించిన డాక్టర్ ఆంజనేయులుగౌడ్, ముఖ్య అతిథి కవి, గాయకుడు జయరాజ్‌లు మాట్లాడుతూ 400 ఏళ్ల క్రితం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ రాజ్యాధికారం చేపడితేనే పేదలకు సాయం చేయవచ్చని గ్రహించి రాజరిక వ్యవస్థను బొందపెట్టడానికి 12మంది మిత్రులతో పోరాటం చేశారని వివరించారు. రాజ్య పరిపాలనలో మహిళలపై అత్యాచారాలు, కులవృత్తులపై పన్నులను సహించలేక చేసిన పోరాటంలో 12మంది నుంచి ప్రారంభమై12వేల మంది వరకు సైనికులు తయారై ఒక్కక్క కోటను జయిస్తూ వచ్చిన ఆయన కోల్కొండ కోటను జయించాడని వివరించారు. 8నెలలు కోల్కొండను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఎదిరించడానికి ఢిల్లీ నుండి పాద్‌షా 50వేల మంది సైనికులను పంపించి యుద్ధం చేయించాడని, ఆ యుద్ధంలో ఓడిపోకూడదని తనంతకు తానే కత్తితో గొంతుకోసుకొని మరణించిన గొప్ప యోధుడు పాపన్న అని వివరించారు. వారసులుగా ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు పోదామని పిలుపునిచ్చారు.

ఆత్మగౌరవం కోసం బంగ్లాను బద్దలు కొడుదాం

తెలంగాణ రాష్ట్రం అంతా నడిగడ్డ వైపు చూస్తున్నది. 52ఏళ్ల నుండి ఒకే కుటుంబ పాలనకు పట్టం కడుతున్న ప్రజలకు ఆత్మగౌరవం లేదా అని.. మనకు అభివృద్ధికాదు ఆత్మగౌరం ముఖ్యం. దానిని కాపాడుకోవడానికి కలిసి నడుద్దాం.. బంగ్లాను బద్దలు కొడుదాం.. ఇందుకు మనం కత్తి పట్టాల్సిన పనిలేదు నోరు విప్పుదాం.. వారి దోపిడీని వివరిద్దాం అని వివరించారు. వేలకోట్ల కాంట్రాక్టులను దక్కించుకొని దోపిడీ చేస్తున్నారన్నారు. ఆపద వస్తే అర్ధరాత్రి ఫోన్‌చేస్తే మీ ఇంటిముందు వాలిపోతానని హామీ ఇచ్చారు. దేశంలో 14లక్షల ఉద్యోగాలుంటే అందులో 6శాతం మంది కూడ బీసీ లు లేరని వివరించారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, గట్టుతిమ్మప్ప, అంపయ్య. రామలింగేశ్వర కాంమ్లే, బల్గెర నారాయణ రెడ్డి, గణేష్, రాములు, బీజాపురం ఆనంద్, శేషంపల్లి నర్సింహులు, అభిలాష్, వాల్మీకి, వినోదాచారి, మన్యం, బికె వెంకటేష్, అచ్చన్నగౌడ్, శ్రీధర్ గౌడ్, హరిప్రసాద్‌గౌడ్, కిశోర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

పెంట్లవెల్లి:కృష్ణానదినుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం జటప్రోల్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన రైతు కమిటీ ఆధ్వర్యంలో ఐదుగురితో కమిటీని ఏర్పాటుచేశారు. ఎవరైనా ఇసుకను తరలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉప సర్పంచ్ నూర్ పాషా, రైతు కమిటీ నాయకులు నాగి రెడ్డి, వీఆర్వో కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సినిమా సమాచారం

వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	: 9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి

- కొల్లాపూర్‌లో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీ
- పాపన్నకు నాయకుల ఘన నివాళి



కొల్లాపూర్‌లో బైక్ ర్యాలీలో గౌడ సంఘం నాయకులు



పెద్దకొత్తపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న నాయకులు

కొల్లాపూర్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగిద్దామని గౌడసంఘం నాయకులు పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న 367 జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఆర్ అండ్ బీ అతిథి గృహ ఆవరణకు చేరుకుని అక్కడ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యక్తిగత కార్యదర్శి జీవీ.రామారావు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలను మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం గౌడ కులస్తులకు న్యాయం చేయాలని, ఆర్థిక, రాజకీయ, ఉపాధి రంగాల్లో వెనకబడిన గౌడ కులస్తులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లను సభలో వ్యక్త పరిచారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దగాడల సుదర్శన్ గౌడ్, గౌరవ సలహాదారు పి.వెంకటస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ గౌడ్, నాయకులు పుల్లయ్యగౌడ్, నాగరాజు గౌడ్, శ్రీదేవిగౌడ్, నరేందర్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, ఉశన్న గౌడ్, రామన్ గౌడ్, ఉమాపతిగౌడ్, గోవిందగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గీతకార్మికుడి భార్యకు రూ.3వేలు పింఛన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన వారికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేషన్ నుండి లోన్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళ్లు అర్పించారు. పబ నాగరాజుగౌడ్, మాచ ర్ల చంద్రయ్యగౌడ్, పబ బాలయ్యగౌడ్, గౌరం వెంకటయ్య గౌడ్, రసాల శ్రీనివాస్‌గౌడ్, సురగాని సురేందర్‌గౌడ్, పబ ఎల్లగౌడ్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

పాపన్న ఆశయాలను కొనసాగించాలి

పెద్దకొత్తపల్లి: ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయిపాపన్న ఆశయాలను కొనసాగించాలని గీతకార్మిక సంఘం మండల అధ్యక్షుడు నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో సర్వాయి పాపన్న చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గౌడ కులస్తుల తలరాతలు మారడం లేదన్నారు. గౌడ కులస్తులు హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అశోక్‌గౌడ్, బక్కన్నగౌడ్, ఉదయ్ గౌడ్, వెంకటేశ్వరగౌడ్, నాగరాజుగౌడ్, రామ్ చందర్‌గౌడ్, రాజుగౌడ్, బాబుగౌడ్, శంకర్ గౌడ్, మోహన్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌పాల్గొన్నారు.



మైలారంలో పాపన్నకు నివాళి అర్పిస్తున్న రామన్ గౌడ్, భాస్కర్‌గౌడ్

డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

అర్హులైన కార్మికులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని కోరుతూ వరిదేల కల్లు సొసైటీ సభ్యులు శుక్రవారం ఆర్డీవ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో ప్రభుత్వం ఈత చెట్ల పెంపకం కోసం పది ఎకరాల స్థలాన్ని కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి నెలకు ఐదు వేల రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని, మరణించిన

సమయ పాలన ప్రకారం బస్సులు నడపాలి

ముక్కిడిగుండం(కొల్లాపూర్ రూరల్): సమయ పాలన ప్రకారం ముక్కిడిగుండం గ్రామానికి బస్సులను నడపాలని డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి నల్లవెల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లాపూర్ ఆర్టీసీ డిపో అధికారులకు బస్సులను నడపాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముక్కిడిగుండం, నార్లాపూర్, లచ్చానాయక్‌తండా, గేమ్యానాయక్‌తండా, సున్నపుతండా, వడ్డేగుడిసెలు, బోడబండతండా, ఎల్లూరు గ్రామాలకు చెందిన విద్యార్థులు బస్సులు సమయపాలనకు రాకపోవడంతో విద్యార్థులు బడులకు చేరుకోలేకుంటున్నారన్నారు. ఆయా గ్రామాలకు ప్రతిరోజు ఉదయం 6కు, 8కు, 10గంటలకు సాయంత్రం 5కు, రాత్రి 7గంటలకు బస్సులు నడపాలని వారు కోరారు. సోమవారం నుంచి బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటాం అని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజు, గ్రామస్థులు మణినాయక్, రాములు, నరేష్, శంకర్, రాము, మల్లయ్య, కురుమయ్య, రామకృష్ణ, నరేందర్, నాగరాజు, మల్లేష్, రమేష్, అంజనేయులు, ఆశన్న, కొంగరిబాబు, సాయికుమార్, పరమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీ సంక్షేమ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి'

కొల్లాపూర్ రూరల్: బాధ్యతాయుత పోస్టులో ఉండి పబ్లిక్‌గా బార్‌లో కాంట్రాక్టర్లతో కలిసి మద్యం సేవించిన జిల్లా మైనార్టీ శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు డి.శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొల్లాపూర్ ఆర్డీఓ రాజేశ్వరికి ఎస్ఎఫ్ఐ నాయకులు హరికృష్ణ, రవిలతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు వసతిగృహాలకు సరఫరా చేసేవారితో కుమ్మక్కు కావడంతోనే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడమే కాకతక్షణమే వసతిగృహాల్లో భోజన మెనూపై విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ అధికారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనకుదిగుతామని వారు హెచ్చరించారు.

విద్యార్థులకు పతంజలి శీతలపానీయాల పంపిణీ

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రుబెల్లా టీకాలు వేయించుకున్న విద్యార్థులకు పతంజలి యోగ సమితి జిల్లా అధ్యక్షుడు అర్జున్ గౌడ్ శుక్రవారం ఆ సమితి శీతలపానీయాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ్‌దేవ్‌బాబా ఆదేశం మేరకు రుబెల్లా వ్యాధి టీకాలు వేయించుకున్న ప్రతి విద్యార్థికి పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొట్ల సురేందర్ ఎంపీటీసీ పల్లె నాగరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌గౌడ్, వార్డు సభ్యులు ఎర్ర శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ హన్మంత్, ఉపాధ్యాయులు నరసింహ, మధు సూదన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

'కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును అమలు చేయాలి'

పెంట్లవెల్లి: కమలేష్‌చంద్ర కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు పని గంటలకు తగు గుర్తింపు ఇచ్చి సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలన్నారు. తపాలా ఉద్యోగులను టార్గెట్ పేరుతో వేధించడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సయ్యద్‌పాషా, శేఖర్, జాఫర్, కిషోర్, ఆస్మద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాప్‌లపై ఆకస్మిక తనిఖీ

కొల్లాపూర్: పట్టణంలోని ఎరువుల షాప్‌లపై శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. శబరి ఫర్టిలైజర్, మన గ్రోమోర్ షాప్‌ల్లో రికార్డులను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఎరువులను విక్రయిస్తే రైతులకు తప్పనిసరిగా రశీదివ్వాలని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులను అమ్మితే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కల్వకుర్తి ఏడీఏ శ్రీనివాస్‌రాజ్, కొల్లాపూర్ ఏడీఏ రవి నాయక్, కొల్లాపూర్ ఏవో నాగరాజు, వంగూరు ఏవో తనూజ, వెల్దండ ఏవో మంజుల, పెంట్లవెల్లి ఏవో నరేష్‌లు ఉన్నారు.

పెంట్లవెల్లిలో:

మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపుల్లో శుక్రవారం కొల్లాపూర్ ఏడీఏ అధికారి రవి, కల్వకుర్తి ఏడీఏ శ్రీనివాస రాజులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విక్రయించే ఎరువులు, విత్తనాలు నాణ్యత లోపించ రాదు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మంజుల, నరేష్, తనూజ పాల్గొన్నారు.

అందుబాటులో జింకు సల్ఫేట్

కోడేరు: మండల వ్యవసాయ కార్యాలయంలో జింక్‌సల్ఫేట్ అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి 2.5 టన్నులు జింకు సల్ఫేట్ వచ్చిందని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పిల్లలకు టీకాలు వేయించాలి

పెద్దకొత్తపల్లి: 9 నెలల నుంచి 15 ఏండ్ల పిల్లలందరికి రుబెల్లా టీకాలను వేయించాలని ఎంపీపీ వెంకటేశ్వ రావు, జడ్పీటీసీ సింగారం వెంకటయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు రుబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో యంఈవో శ్రీనివాసులు, మండల వైద్యాధికారి మౌనిక, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శారద, ఎఎన్ఎం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

పెద్దకొత్తపల్లి: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు లింగస్వామి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముస్లింల ఓటు బ్యాంకు కోసం తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. ఇప్పటికైన టీఆర్ఎస్ ప్రభుత్వం విమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సిద్ధార్థ, రాజు, శివ, రాములు, రమేష్ రాథోడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: సెప్టెంబర్ 17ను ప్రభుత్వం తెలంగాణ విమోచన దినంగా ప్రకటించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు అశోక్‌నంద శుక్రవారం డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ప్రవీణ్, మల్లేష్, సాయి, నరసింహ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేవైఎం నాయకులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సమస్యల పరిష్కారానికి కృషి

- తహసీల్దార్ వెంకటరమణ



పెంట్లవెల్లి: మండలంలోని అన్ని గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నానని తహసీల్దార్ వెంకటరమణ శుక్రవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

రేషన్‌బియ్యం పంపిణీలో అక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం..?

బియ్యం పంపిణీలో ఇప్పటివరకు ఎలాంటి అక్రమాలు జరగలేదు. అక్రమాలకు తావు లేకుండా ప్రతి నెల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. అప్పుడప్పుడు రేషన్ షాప్‌లపై ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాం. అక్రమాలకు పాల్పడినవారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న ఫిర్యాదులపై ఎలా స్పందిస్తారు..?

కృష్ణానదినుంచి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. ఎవరైన తరలిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని గ్రామ రైతు కమిటీ సభ్యులకు తెలిపాం. అదేవిధంగా వీఆర్వో, వీఆర్ఏలు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు.

ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను పరిష్కారం చేస్తున్నారా..?

ప్రజావాణి ద్వారా వచ్చే సమస్యలను సత్వరమే సంబంధిత అధికారులకు ఇచ్చి సమస్యను పరిష్కారం చేస్తున్నాం. అలాగే రైతులు సమస్యలపై కార్యాలయానికి వస్తే వీఆర్వోకు దరఖాస్తు ఇచ్చి వారి సమస్యను పరిష్కరిస్తున్నాం.

సిబ్బంది కొరత ఎలా ఉంది..?

సిబ్బంది కొరత కార్యాలయంలో చాల ఉంది. ఇంకా ఐదుగురు వీఆర్వోలు, ఒక సీనియర్ అసిస్టెంట్‌ను నియమించాలి. సిబ్బంది కొరత ఉన్నా ప్రజలనుంచి వచ్చే వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తునే ఉన్నాం.

ఆంధ్రజ్యోతి
నాగర్‌కర్నూల్
9
నాగర్‌కర్నూల్ । శనివారం 19 ఆగస్టు 2017
నాగర్‌కర్నూల్ । బిజినేపల్లి । తెలకపల్లి । తిమ్మాజిపేట । తాడూరు

మండల స్కూల్ గేమ్స్ సెలక్షన్స్

బిజినేపల్లి: బిజినేపల్లి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల స్కూల్ గేమ్స్ సెలక్షన్లను శనివారం నాడు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి తెలిపారు. స్కూల్ గేమ్స్‌లో పాల్గొనే విద్యార్థులను తప్పక తీసుకురావాలని ఆయన కోరారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ గేమ్స్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పొలంలో నెమలి.. అధికారులకు అప్పగింత


పోలీసుల నుంచి నెమలిని తీసుకుంటున్న ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్

బిజినేపల్లి: మండలంలోని లింగసానిపల్లి గ్రామంలో శుక్రవారం నెమలి వ్యవసాయ పొలంలో పడి ఉండడాన్ని గమనించిన గ్రామస్థులు సర్పంచ్ సందడి నరేందర్‌రెడ్డికి నెమలిని అప్పగించారు. దీంతో సర్పంచ్ పోలీస్ స్టేషన్‌కు నెమలిని తరలించగా పోలీసులు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ బాలకిష్టమ్మకు నెమలిని అప్పజెప్పారు. అస్వస్థతకు గురైన నెమలికి చికిత్సలు నిర్వహించి గంగారం ఫారెస్టులో వదిలిపెడతామని అధికారులు తెలిపారు.

పంటలను పరిశీలించిన ఏఓ

బిజినేపల్లి : మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయ పంటలను శుక్రవారం నాడు వ్యవసాయాధికారి కమల్‌కుమార్ పరిశీలించారు. మంగనూరు, వెల్గొండ, వడ్డెమాన్, బిజినేపల్లి గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించి పత్తి పంటలో పచ్చదోమ, తెల్లదోమ, పిండినల్లి, పేనుబంక, రసం పీల్చేపురుగులు ఆశించాయని వాటి నివారణకు ఇమిడాక్లోరోఫైడ్ ఒక మిల్లీలీటర్ లీటర్ నీటిలో కలిపి లేదా అసిఫెట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి ఇంకా ప్రోఫినోఫాస్ రెండు మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయవచ్చు. దీనిలో ఏదో ఒక మందు ఉపయోగించాలని, అన్ని కలిపి పిచికారి చేయరాదన్నారు. ఏఈఓ మధుసూధన్‌రెడ్డి తదితరులున్నారు.

'జిల్లా సదస్సును జయప్రదం చేయండి'

బిజినేపల్లి: టీమాస్ ఫోరం తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఫోరం అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు బిజినేపల్లి మండల కేంద్రంలో టీమాస్ ఫోరం జిల్లా సదస్సు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్.శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా నాయకులు బోనాసి శుభాకర్, చంద్రశేఖర్, గంగాధర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మల్లేష్, ఎల్‌హెచ్‌పిఎస్ హన్మనాయక్, దళిత సంఘాల నేతలు వెంకటస్వామి, ఊశన్న, బాలయ్య, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కందనూలులో... టీమాస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని టీమాస్ జిల్లా నాయకులు దేశ్యానాయక్, శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం టీమాస్ ప్రచారజాతా ఆటోను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీమాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభను ఈనెల 20న లహరి గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు ఈ సభకు ప్రజాగాయకులు గద్దర్, విమలక్క, తమ్మినేని వీరభద్రం, జాన్‌వెస్లీ, జెబి రాజు, కంచె ఐలయ్యలు పాల్గొంటారన్నారు.

భగీరథ పనులను అడ్డుకున్న గ్రామస్థులు

మంగనూరు (బిజినేపల్లి): మండలంలోని మంగనూరు గ్రామంలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ పనులను శుక్రవారం నాడు గ్రామస్థులు అడ్డుకున్నారు. మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా నిర్వహిస్తున్నారని వేముల శ్రీనివాసులు, రాంరెడ్డి, సత్తయ్య, సిద్ధయ్య, మల్లికార్జున్ ఆరోపించారు. ఇంటి నిర్మాణాలను కూలగొట్టి మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టడం తగదని గత మాసంలో ఏర్పాటు చేసిన పైప్‌లైన్ మాదిరి పున:నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలకు ఆటంకం కల్గించే విధంగా మిషన్ భగీరథ పనులు చేపడుతున్నారని డిమాండ్ చేశారు.

తూనికల అధికారులు ఆకస్మిక తనిఖీ

నాగర్‌కర్నూల్ అర్బన్: జిల్లా కేంద్రంలో తూనికల కొలతల అధికారులు ఫర్టిలైజర్స్ దుకాణాల్లో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలోని సీడ్స్ దుకాణంలో జిల్లా లీగల్ మెథడాలజీ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో విత్తనాల తూకాలను, కాంటాను తనిఖీ నిర్వహించారు.

రైల్వే నిర్మాణానికి పోరాటం

నాగర్‌కర్నూల్ అర్బన్: గద్వాల-మాచర్ల రైల్వే నిర్మాణం జరిగేవరకు నాగర్‌కర్నూల్ ప్రజలు సమైక్యపోరాటానికి సిద్ధం కావాలని రైల్వే లైనX సాధన పోరాట సమితి అధ్యక్షులు జమాల్ బిహారీ పట్టణ ప్రజలకు పిలుపుని చ్చారు. స్వాతంత్ర్యం సిద్దించి ఏడు దశాబ్దాలు కావస్తున్నా రైలు మార్గానికి నోచుకోక పోవడం దురదృష్టకరమని అన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నగర పంచాయతీ చైర్మెన్ వంగా మోహన్‌గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం గౌడ కులస్తులంతా అంకితభావంతో కృషి చేయాలని ఆయన కోరారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆర్థికంగా సామాజికంగా గౌడ కులస్తులు ఉన్నత స్థాయికి తీసుకురావడానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు వంగ ఫకీరయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లయ్య గౌడ్, బాలా గౌడ్, అనంతసాగర్ నారాయణ గౌడ్, కేశవులు గౌడ్, పెంటయ్య గౌడ్, రమేష్ గౌడ్, నాగరాజు గౌడ్, రవి గౌడ్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంతాన్ని ప్రథమంగా స్వయంగా పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచX కవితా, జేఏఈ మండల కన్వీనర్ వేణుగోపాల్ గౌడ్, జోగు ప్రదీప్ కుమార్, కొత్త వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులర్పిస్తున్న నగర పంచాయతీ చైర్మెన్ వంగా మోహన్‌గౌడ్

తెలకపల్లి: మండల గౌడ సంఘం అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్, మండల గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి బాలస్వామి గౌడ్, బాలగౌడ్, పలువురు గౌడ సంఘం నేతలతో పాటు సీపీఎం నాయకులు, జైజవాన్ జైకిసాన్ ఫౌండేషన్ నాయకులు, ఎంఎస్ఎఫ్ నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మకొండలో రెవెన్యూ సదస్సు

తిమ్మాజిపేట, (గుమ్మకొండ): మండల పరిధిలోని గుమ్మకొండలో శుక్రవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజల నుండి భూములకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు తీసుకున్నారు. భూమి అమలు, విరాసత్X , ఇండ్లు, రేషనX బియ్యం తదితర అంశాలపై రెవిన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దారు సుదర్శనX రెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లో సోమవారం తిమ్మాజిపేటలోని తహసీల్దారు కార్యాలయంలో ఉంటారని మిగిలిన వారాలు వీఆర్‌ఓలు తమకు కేటాయించిన గ్రామాల్లో అందుబాటులో ఉంటారన్నారు. సమస్యలను గ్రామాలకు వచ్చిన వీఆర్‌ఓలకు లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచX అనితా సత్యంయాదవ్, వీఆర్‌ఓ రాఘవేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గొరిటలో వరి పంటను పరిశీలించిన అధికారులు

తిమ్మాజిపేట (గొరిట): మండల పరిధిలోని గొరిట గ్రామంలో శుక్రవారం వ్యవసాయ అధికారులు వరి పంటను పరిశీలించారు. గ్రామ విత్తన పథకం కార్యక్రమం కింద రైతులతో కలిసి వరి పంటను పరిశీలించి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు గ్రామవిత్తన పథకంపై రైతులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీవాణి, ఏఈఓ సంతోషి పలువురు రైతులు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరిపించాలి

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు జి.అశోక్

కందనూలు: జిల్లా మైనార్టీ శాఖలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.అశోక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శుక్రవారం ఏఓకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలకు అవసరమైన ఎలక్ట్రికల్ వస్తువులు కొనడంలో భారీ అక్రమాలు జరిగాయని తనకు ముడుపులు చెల్లించేవారికి గుడ్లు, చికెన్ టెండర్లను అప్పగించారని ఆయన పేర్కొన్నారు. నిరంతరం వాళ్లను డబ్బుల కోసం వేధిస్తూ విద్యార్థుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే అధికారిపై విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నేతలు మల్లేష్, నవీన్, శివ, బద్రి, శ్రీశైలంలు పాల్గొన్నారు.

వయ్యారిభామ మొక్కలు ప్రమాదం


పాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న రావెప్ విద్యార్థులు, శాస్త్రవేత్తలు

నాగర్‌కర్నూల్ వ్యవసాయం: పార్థీనియం (వయ్యారిభామ) కలుపు మొక్కలు ప్రమాదకరమని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ఎం.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పార్థీనియం(వయ్యారిభామ) కలుపు మొక్కల నిర్మూలనకై పాలెం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాలెం కేవీకేలో వయ్యారిభామ కలుపు మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి పార్థీనియం మొక్కల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఒక్కొక్క మొక్క దాదాపు పదివేల నుంచి 50వేల వరకు విత్తనాలు ఉత్పత్తి చేస్తుందని, ఈ ఉత్పత్తి చేసే పుప్పొడి వల్ల టమాట, వంగ, మిరప, మొక్కజొన్న పంటలపై పడినప్పుడు సరిగా ఫలదీకరణ జరగదని చెప్పా రు. దీని నివారణ ఒక్కటే మొక్కను తొలగించడమే మార్గమనాన్నరు. జైగోగ్రామా బైకొలరేటా అనే పెంకుపురుగులు పార్థీనియం మొక్కలన బాగా తింటాయని, వీటి నివారణ కొరకు పురుగుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు స్పంధనాభట్, ఎంపిప రాములు, సర్పంచ్ సుమలతా శ్రీనివాస్ గౌడ్, రావెప్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



శ్రీరమణ:	లై
రామకృష్ణ :	నేనే రాజు నేనే మంత్రి
రవి :	జయ జానకి నాయక

గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నంబర్లు

హెచ్‌పీ గ్యాస్	08540-226218
భారత్ గ్యాస్	08540-224446

కూరగాయల ధరలు

టమాట	రూ.40	చిక్కుడు	రూ.32
వంకాయ	రూ.34	క్యాప్సికమ్	రూ.80
బెండకాయ	రూ.20	క్యాలీఫ్లవర్	రూ.30(1)
పచ్చి మిర్చి	రూ.35	చేమగడ్డ	రూ.60
గోకరకాయ	రూ.20	ఉల్లిగడ్డ	రూ.40
బీరకాయ	రూ.24	ఆలుగడ్డ	రూ.16
దోసకాయ	రూ.15	బీట్‌రూట్	రూ.40
దొండకాయ	రూ.16	మునగ	రూ.10(2)
కాకరకాయ	రూ.24	కిరదోస	రూ.80
క్యారేట్	రూ.60	ఆకుకూరలు	రూ.10 (5)
క్యాబేజీ	రూ.40		

బంగారు, వెండి ధరలు

బంగారం (10గ్రా):	రూ. 30,000
వెండి (కిలో):	రూ. 41,200

మట్టి వినాయకుల శిక్షణను పరిశీలించిన జేసీ

కాలుష్య నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

నాగర్‌కర్నూల్ అర్బన్: విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను జేసీ సురేంద్రకరణ్ పరిశీలించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్X బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల తయారిపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు మట్టితో చేసిన విగ్రహాల తయారీ పర్యావరణ పరిరక్షణకు ఉపయోగకరంగా ఉంటుందని జేసీ అన్నారు. కాలుష్య నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జేసీ సురేందర్ కరణ్ అన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అవోపా అధ్యక్షుడు రాధాకృష్ణ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాదికారి జనార్ధనX రావు, ఎనX జీసీ (నేషనల్ గ్రీనX కార్ప్) ఉపాధ్యాయులు ఎనX . జగపతి రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు సామ రమేష్, పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నాగర్‌కర్నూల్ అర్బన్: మండల సమాఖ్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సెర్ప ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అద్యక్షుడు డిమాండ్ చేశారు. మండల సమాఖ్యలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 16 నుండి నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగుల సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పుష్కరకాలంగా పని చేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని గత ప్రభుత్వాలు హామీలు గుప్పించి ఉద్యోగులను విస్మరించారని అన్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వంలోనైనా మాబతుకుల మారే విధంగా ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

23న కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

తెలకపల్లి : ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన ఇంటర్వ్యూలు ఈనెల 23నుంచి వివిధ బ్యాంకుల్లో నిర్వహిస్తారని ఈఓఆర్‌డీ ప్రకాష్‌కుమార్ తెలిపారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........................
2. SGNI ▸..........................
3. FTLI ▸..........................
4. CPYO ▸..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........................
2. వేశంమాస ▸..........................
3. కాగారారం ▸..........................
4. వాదేయంల ▸..........................

చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!



చుక్కలు కలపండి



World Photography Day

స్మైల్ ప్లీజ్





ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?

రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.


టీచర్ : !!!!!!!!!!

రంగులు వేయండి



music sound voice sports
editing reports weather announce

క్రాస్ వర్డ్



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

